క్లుప్తంగా

మాదిగలు జగన్‌కు అండగా నిలవాలి

ఎమ్మెల్సీ ఇజ్రాయిల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

పి.గన్నవరం: మాదిగలకు ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా నుంచి తనను శాసన మండలికి పంపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాదిగలంతా అండగా నిలవాలని, వచ్చే ఎన్నికల్లో జగన్‌ను గెలిపించాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కోరారు. మానేపల్లి జానగట్టు అరుంధతి పేటలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పాటి రాజేష్, ఆకుమర్తి రమేష్, ఉండ్రాజవరపు దుర్గారావు, నాగరాజు, అభిషేక్, ఆకుమర్తి రాజు, ఆకుమర్తి చినరమేష్, యార్లగడ్డ నాగబాబు, దిగుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడుదాం

అంబాజీపేట: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడదామని అంబాజీపేట స్వామి వివేకానంద యోగా ఆశ్రమం, ఆయుర్వేదం ఫిజియోథెరపీ హాస్పటల్ వైద్యుడు, యోగా గురువు యోగా శ్రీనివాస్ అన్నారు. స్థానిక సాయికృష్ణ తల్లీపిల్లల ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న యు.నాగబాబుకు మూడు ప్యాకెట్ల రక్తాన్ని గురువారం అందజేశారు. అలాగే అమలాపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన వారికి 11 మంది యోగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో కె.సత్తిబాబు, ఎం.కొండ, పి.నవీన్, వై.మధుసూదన్‌రావు, ఎస్.మాధవ్, ఎస్.కిరణ్, ప్రవీణ్, ఎస్.నాగబాబు, ఎల్.సాత్విక్, ఎం.శ్రీను, ఎల్.మధుసూదనరావు ఉన్నారు.

నేడు సాగు నీటి సరఫరా

కొత్తపేట: వంతుల వారీగా సాగు నీరు సరఫరాలో భాగంగా వాడపాలెం లాకు పైన వాడపాలెం ఓల్డ్, న్యూ చానళ్లకు శుక్రవారం నుంచి సాగునీరు సరఫరా చేస్తామని ఇరిగేషన్ శాఖ కొత్తపేట సెక్షన్ ఆఫీసర్ వి.నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకూ (24 గంటలు) నీరు సరఫరా చేయనున్నట్టు చెప్పారు. ఆయా చానళ్ల కింద రబీ వరి పంట సాగు చేస్తున్న రైతులందరూ పంట బోదులను బాగుచేసుకుని, సాగునీటిని చివరి భూముల వరకూ వినియోగించుకోవాలని కోరారు.

13, 14 తేదీల్లో కబడ్డీ పోటీలు

సఖినేటిపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక మూడు తూములు సెంటర్లో ఈ నెల 13, 14 తేదీలలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్టు అంబేడ్కర్ యూత్ సొసైటీ సభ్యులు గురువారం తెలిపారు. యూత్ సొసైటీ 42వ వార్షిక దినోత్సవం సందర్భంగా ఈ పోటీలను ఏర్పాటు చేశామని వారన్నారు. పోటీలలో పాల్గొనదలచిన జట్లు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించాలన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

అన్నదానం ట్రస్టుకు విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాలబాలాజీ స్వామివారి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన ట్రస్టుకు గురువారం దాతలు రూ.10 వేలు విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన పులపర్తి లలిత ప్రణతి, ప్రియహాసిని పుట్టిన రోజు సందర్భంగా ఏటా ఆగస్టు 3న అన్నదానం నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యులు ఈ విరాళం ఇచ్చారని ఆలయ ఈఓ గ్రంధి మాధవి తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ ఉద్యోగులు, అర్చకులు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



విఘ్నేశ్వరుని ఆలయంలో స్వామిని దర్శించుకుంటున్న పాముల రాజేశ్వరీదేవి

అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకురాలు పాముల రాజేశ్వరీదేవి గురువారం ప్రత్యేక పూజలు జరిపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని, ఎన్నికల్లో 175 సీట్లలో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థులు, అలాగే 25 ఎంపీ అభ్యర్థులు గెలవాలని విశేష పూజలు జరిపారు. ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, పాముల దేవీశ్రీప్రసాద్ ఉన్నారు.

భారీ అన్న సమారాధన

అంబాజీపేట: తొండవరం శివారు ముహర్తాల చెరువులో ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఏటా ఉగాది పండగను పురస్కరించుకుని గ్రామస్తులంతా అమ్మవారి ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహిస్తారు. దీనిలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఆనందోత్సాహాలతో రంజాన్

- మసీదులు, ఈద్గాల్లో ఈదుల్ ఫిత్ర్ నమాజు
- పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్న ముస్లిం సోదరులు



కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మామిడికుదురు మసీదులో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు

మామిడికుదురు: పవిత్ర రంజాన్ పండగను ముస్లింలు గురువారం ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల్లోని మసీదులు, ఈద్గా మైదానాల్లో ముస్లింలు ఉదయాన్నే ఈదుల్ ఫిత్ర్ నమాజు చేశారు. స్థానిక సున్నీ జామియా మసీదులో జరిగిన ప్రత్యేక నమాజ్ ప్రార్థనల్లో భారీ సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. మత ప్రబోధకులు సాదిక్ అన్వర్ రజ్వీ రంజాన్ ప్రాధాన్యతను వివరించారు. ముస్లింలు పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. రంజాన్ పండగ సందర్భంగా మామిడికుదురులో కోలాహలం నెలకొంది.

ప్రతి ఒక్కరిపై అల్లాహ్ అనుగ్రహం చూపాలి

ప్రతి కుటుంబంపై అల్లాహ్ అనుగ్రహం చూపాలని పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం మామిడికుదురు సున్నీ జామియా మసీదులో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. నెల రోజుల ముస్లింల ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఫలించి, ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించానన్నారు. నియోజకవర్గ ప్రజలపై కూడా అల్లాహ్ కరుణ చూపాలని వేడుకున్నానని చెప్పారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పాయసం, ఆహారం పొట్లాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాము, నాయకులు ఇందుకూరి నరసింహరాజు, జక్కంపూడి తాతాజీ, నూరైన్ అబ్బాస్, అన్వర్ తాహిర్ హుస్సేన్, సజ్జాద్ హుస్సేన్, గౌస్ మొహిద్దీన్, సర్కిల్ ముస్తఫా, మజహర్ అలీ, తులా గోపాలకృష్ణ, కడలి శ్రీను, జాలెం కృష్ణారావు, తాడి రామకృష్ణ, అడ్డగళ్ల సాయిరామ్ పాల్గొన్నారు.

కొత్తపేట: రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం ఉదయం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పేదలకు దాన, ధర్మాలు చేశారు. కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం, మార్కెట్‌వీధి మసీదులు, పలివెల, వానపల్లి గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కొత్తపేటలో మండల ముస్లిం నాయకుడు షేక్ గౌస్, మసీదు, షాదీఖానా కమిటీ ప్రెసిడెంట్ షేక్ ఖాజాబాబు, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు మహ్మద్ హారూన్, మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ బడేమియా తదితరులు, పలివెలలో వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ వల్లీబాబా తదితర ముస్లిం నాయకులు రంజాన్ వేడుకలు నిర్వహించారు.



అంబాజీపేటలో మసీదుకు ర్యాలీగా వెళుతున్న ముస్లిం సోదరులు

ఐక్యతను చాటే పండగ

అంబాజీపేట: మండలంలోని ముస్లింలు రంజాన్ పండగను అత్యంత ఘనంగా చేసుకున్నారు. మానవుల మధ్య ప్రేమ, ధనిక తేడా ఉండరాదని, పవిత్ర రంజాన్ ఐక్యతను చాటిచెబుతుందని పలువురు పేర్కొన్నారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఖబర్‌స్థాన్‌కు వెళ్లి, అక్కడ దివంగతులైన తమ పెద్దల ఆత్మశాంతికి ప్రార్థించారు.

ఆలమూరు: మండలంలోని ఆలమూరు, నర్శిపూడి, పెదపళ్ల గ్రామాల్లో ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మత సామరస్యానికి, సోదరభావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీకైన రంజాన్‌ను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. తొలుత ముస్లింలు సంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలను ధరించి మసీదులకు చేరుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్ నమాజ్ తర్వాత పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

జగన్‌కు విజయం చేకూరాలని పాస్టర్ల ప్రార్థనలు



పొన్నమండలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

రాజోలు: దేవుని ఆశీస్సులతో రెండో పర్యాయం సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం సాధించాలని ఆల్ పాస్టర్స్ ఫెలోషిప్(ఏపీఎఫ్‌పీ) ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు గురువారం ప్రార్థనలు చేశారు. పొన్నమండ గ్రామంలో ఏపీఎఫ్‌టీ భవనంలో జరిగిన సమావేశంలో రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజోలు అసెంబ్లీ అభ్యర్థిగా గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా రాపాక వరప్రసాదరావును విజయపథంలో నిలిపి, సీఎం జగన్‌ను కానుకగా ఇవ్వాలన్నారు. వైఎస్సార్ సీపీ విజయానికి తామంతా కృషి చేస్తామని పాస్టర్లు మద్దతు ప్రకటించారు. పాస్టర్లు దాకే మనోహర్‌దాస్, రాజు, అర్థల షాలెం రాజు, ఐ.జాన్సన్, వి.సునీల్, దాకే అబ్రహం శామ్యూల్, జి.తిమోతి, అభిషేక్, దాకే సురేష్, కుక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

సఖినేటిపల్లి: కేశవదాసుపాలెంలో గురువారం యెనుముల సత్య బంగారయ్య కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు పరామర్శించారు. సత్య బంగారయ్య ఇటీవల మృతి చెందారు.

సంక్షేమ పాలనతో చరిత్ర సృష్టించిన జగన్

వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రాపాక, విప్పర్తి



మానేపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాపాక, విప్పర్తి

పి.గన్నవరం: చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. మానేపల్లిలో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, తమను గెలిపించాలని కోరారు. జగన్ పాలనలో పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని వివరించారు. మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న ప్రతిపక్ష నేతలను నమ్మవద్దని కోరారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని, ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ గెలిపించాలన్నారు. అనంతరం వాడ్రేవుపల్లి గ్రామంలో విప్పర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పితాని నర్సింహరావు, అడ్డగళ్ల వెంకట సాయిరామ్, ఇందుకూరి నర్సింహరాజు, సర్పంచ్ పితాని చంద్రకళ, కార్పొరేషన్ డైరెక్టర్ మద్దుల వరలక్ష్మి, నాయకులు యన్నాబత్తుల భూషణం, కోళ్ల గణపతి, చిట్టూరి రవికుమార్, యల్లమెల్లి శ్రీను, కొపనాతి రోజావాణి, పితాని సురేష్, పేరిచర్ల కుమార్‌రాజు, మంగం చిట్టిబాబు, బొక్కా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జగన్, జగ్గిరెడ్డి విజయానికి కృషి చేస్తాం

మూకుమ్మడి రాజీనామాలు చేసిన వలంటీర్లు



గోపాలపురంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని కలిసి మద్దతు తెలుపుతున్న మోడేకుర్రు వలంటీర్లు

కొత్తపేట: నియోజకవర్గంలో మళ్లీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విజయానికి, తద్వారా రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని రాజీనామాలు సమర్పించిన వలంటీర్లు ప్రకటించారు. టీడీపీ, జనసేన పార్టీ నేతల చర్యలతో నియోజకవర్గంలో గ్రామ వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాల పర్వం కొనసాగుతోంది. కొత్తపేట మండలం మోడేకుర్రు, రావులపాలెం మండలం కేతరాజుపల్లి, ఆత్రేయపురం మండలం ర్యాలి, వద్దిపర్రు గ్రామాల వలంటీర్లు రాజీనామాలు చేసి అధికారులకు సమర్పించి, గురువారం గోపాలపురంలో ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ కరోనా సమయంలోనూ ప్రాణాలకు తెగించి సేవలందించిన తమపై టీడీపీ, జనసేన అధినాయకులు అవమానకర వ్యాఖ్యలతో తీవ్ర మనస్తాపం చెందామని చెప్పారు. ఈ ఎన్నికల నేపథ్యంలో తమ సేవలకు అడ్డంకులు సృష్టించి, వలంటీర్ల సేవలు నిలిపివేశారని, అందువల్ల స్వచ్ఛందంగా రాజీనామాలు చేశామన్నారు.

ఓటమి భయంతోనే నీటిమూటల హామీలు

వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు



పల్లిపాలెంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో గొల్లపల్లి



మలికిపురంలో ప్రచార రథాలను ప్రారంభించిన గొల్లపల్లి సూర్యారావు

రాజోలు: ఎన్నికల్లో ఓటమి భయంతోనే చంద్రబాబు నోటికి వచ్చిన నీటిమూటల హామీలిస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గురువారం శివకోడులో వైఎస్సార్ సీపీ నాయకుడు స్టుడియో వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో గొల్లపల్లి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ గతంలో సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని పూర్తిగా విస్మరించి పాలన చేసిన చంద్రబాబు, లేనిపోని అమలు సాధ్యంకాని హామీలను ప్రకటిస్తున్నారన్నారు. బీసీల పార్టీ అని చెప్పుకుంటూ కొన్నేళ్లుగా మోసం చేస్తూనే ఉన్నారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో టీడీపీ ఎంత మంది బీసీలకు సీట్లు ఇచ్చిందని, టీడీపీ, జనసేన పార్టీలను నమ్ముకుని అనేక మంది దళిత, బీసీ వర్గాలకు చెందిన ఆశావాహులు అన్ని విధాలా మోసపోయారన్నారు. అత్యధికంగా బీసీలకు రాష్ట్రంలో 48 అసెంబ్లీ, 11 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలతో పాటు, మహిళలకు 50 శాతం పైగా రిజర్వేషన్ కల్పించారన్నారు. రాజోలు, మలికిపురం మండల పార్టీ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, అడబాల బ్రహ్మాజీ, జెడ్పీటీసీ బళ్ల ప్రసన్నకుమారి, రాజోలు సొసైటీ అధ్యక్షుడు కూనపరెడ్డి రాంబాబు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, పార్టీ నాయకులు మంగెన సింహాద్రి, సూరిశెట్టి బాబి, కనపాల బాబురావు, బొమ్మిడి వెంకటేష్, మట్టా ఏడుకొండలు, ఇంటిపల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో జీవన భృతి ఇచ్చిన జగన్

సఖినేటిపల్లి: చేపలవేట నిషేధ కాలంలో సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారులకు సకాలంలో జీవన భృతి ఇచ్చినది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమేనని పార్టీ రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. పల్లిపాలెంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామానికి చెందిన 60 మంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరగా, పార్టీ కండువాలు వేసి గొల్లపల్లి సాదరంగా ఆహ్వానించారు. గొల్లపల్లి మాట్లాడుతూ టీడీపీ హయాంలో కేవలం రూ.4 వేలు ఉన్న జీవన భృతిని జగనన్న ప్రభుత్వం రూ.10 వేలకు పెంచిందన్నారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, ఎంపీటీసీ పోతాబత్తుల భాస్కరరావు, సర్పంచ్ కొండా జాన్‌బాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్, సరెళ్ల విజయ్ ప్రసాద్, చిట్టిబాబు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార రథాలు ప్రారంభం

మలికిపురం: ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికలలో కూడా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపొందాలని గొల్లపల్లి సూర్యారావు అన్నారు. 14 ఎన్నికల ప్రచార రథాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఐదేళ్లుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను జోడు గుర్రాలుగా నడిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అడబాల వీరబ్రహ్మాజీరావు, ఎంపీపీ వీరా మల్లిబాబు, జెడ్పీటీసీ బళ్ల ప్రసన్నకుమారి, నాయకులు చిన్నరాజా, మంగెన సింహాద్రి, రమేష్, శివకుమార్, కుమార్ పాల్గొన్నారు.

జాతరకు భక్తుల తాకిడి

ఆలమూరు: చింతలూరు నూకాంబిక అమ్మవారి జాతర, తీర్థోత్సవాలకు భక్తుల తాకిడి కొనసాగుతోంది. నాలుగో రోజు గురువారం భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కుబడులు తీర్చుకున్నారు. జెయింట్‌వీల్, కొలంబస్, రంగులరాట్నాలను ఎక్కేందుకు చిన్నారులు ఆసక్తి కనబర్చారు. ఆలయం వద్ద పలు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన

సఖినేటిపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి బూత్‌లలో ఓటింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన విధానాలపై గురువారం శృంగవరప్పాడులో అవగాహన సదస్సును జేసీఎస్ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్ నిర్వహించారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపాక వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కోర్ కమిటీ సభ్యులతో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం పేరుతో జరిగిన సమావేశంలో మోహన్ మాట్లాడారు. ఈ సందర్భంగా సిద్ధం కిట్లను పంపిణీ చేశారు. అలాగే ఓటర్లుకు అటు ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, ఇటు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావుకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు ఓటర్లు వేసేలా తగిన కృషి చేయాలని కోరారు. మండల ఏఎంసీ చైర్మన్ ఇంజేటి శామ్యూల్‌రాజు, మద్దాల భాను, యెనుముల ఆనంద్‌కుమార్, తాడి సహదేవ్, చెల్లుబోయిన రాంబాబు, రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సామాజిక విప్లవోద్యమ పితామహుడు పూలే

- ఘనంగా పూలే జయంతి
- పలువురు నేతల నివాళులు



సంధిపూడిలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



తాటిపాక సెంటరులో పూలే విగ్రహం వద్ద గొల్లపల్లి తదితరుల నివాళులు



కొత్తపేటలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ మార్గన తదితరులు



మాచవరంలో పూలే చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

కొత్తపేట: మహాత్మా జ్యోతీరావు పూలే సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఉద్యమించిన సామాజిక విప్లవోద్యమ పితామహుడని ఎంపీపీ మార్గన గంగాధరరావు అన్నారు. పూలే జయంతి పురస్కరించుకుని గురువారం వైఎస్సార్ సీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో పూలే విగ్రహానికి ఎంపీపీ మార్గన, సర్పంచ్ రెడ్డి చంటి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకుడు మట్టపర్తి సూర్యచంద్రరావు, ఖండ్రిగ, మోడేకుర్రు పీడీసీ కన్వీనర్లు దూనబోయిన శ్రీనివాసరావు, కుడుపూడి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ దంగేటి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ పితాని రాంబాబు, బొక్కా లోకేష్ తదితరులు నివాళులర్పించారు. అలాగే మండల బీసీ ఉద్యోగుల సంఘం, యూటీఎఫ్ నాయకులు పూలమాలలు వేశారు. ఆర్ఎస్ బీసీ కన్వెన్షన్ హాలు వద్ద మండల శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే పెద్దిరాజు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

మలికిపురం: బహుజన సమన్వయ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక పూలే అంబేడ్కర్ భవనంలో పూలే వర్ధంతి నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షుడు గెడ్డం తులసి భాస్కరరావు పూలే సేవలు కొనియాడారు.

ఆశాజ్యోతి పూలే : జగ్గిరెడ్డి

ఆలమూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక విప్లవనేత జ్యోతీరావు పూలే స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సంధిపూడి బీసీ ఏరియాలో పూలే జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూలే దంపతుల చిత్ర పటానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపీడీఓ మేరీ రోజ్, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, చెముడులంకలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసుతో పాటు, ఆయా పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

బడుగుల అభ్యున్నతికి కృషి

రాజోలు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన పూలే ఆదర్శనీయుడని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గురువారం తాటిపాక సెంటరులో పూలే విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. కుల సమానత్వాన్ని ప్రచారం చేసి, అట్టడుగు ప్రజల హక్కుల కోసం పూలే పోరాటం చేశారన్నారు. సర్పంచ్ చొప్పల గుణనాథ్, పార్టీ నాయకులు యెనుముల నారాయణస్వామి, మట్టా ఏడుకొండలు, కొప్పాడి దుర్గారావు, మద్దుల కాసు, భాస్కరరావు, బొంతు మణిరాజు, బండారు కాశీ, గోపి పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు పూలే

మామిడికుదురు: మహాత్మా జ్యోతీరావు పూలే ఆదర్శనీయుడని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జీఎస్ ప్రసాద్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా మామిడికుదురు బాలుర వసతి గృహంలో ఉన్న పూలే విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు కె.సత్యనారాయణ, ఎ.కొండయ్య, టీఆర్‌కే గణపతిరావు, సీహెచ్ కేశవరావు, బాలం పెద్దిరాజు పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

అంబాజీపేట: సామాజిక విప్లవోద్యమ నేత పూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నేలపూడి స్టాలిన్‌బాబు అన్నారు. మాచవరంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ అధ్యక్షతన పూలే జయంతిని ఎంపీపీ ఇంటి వద్ద నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, అప్పన శ్రీను, మట్టపర్తి హరి, ఉందుర్తి నాగబాబు పాల్గొన్నారు. ముక్కామలలో ప్రాంతీయ శెట్టిబలిజ సంఘ నాయకుల కొప్పిశెట్టి రాంబాబు, గుబ్బల సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు.

దళిత వర్గాలకు ప్రత్యేక పథకాలు

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి
- అముడ చైర్మన్ డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో దళితుల ఆత్మీయ సదస్సు



కొత్తపేటలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని సత్కరిస్తున్న డేవిడ్‌రాజు, స్వరూప్‌రాజ్

కొత్తపేట: రాష్ట్రంలో దళిత వర్గాలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న అంశాన్ని వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్యే, స్థానిక అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర దళిత నాయకుడు, అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఆయన తనయుడు, దళిత యువ నాయకుడు స్వరూప్‌రాజ్ ఆధ్వర్యంలో మండలంలో దళితులతో ఆత్మీయ సమావేశం, ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి సన్మాన కార్యక్రమాలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ఎస్ బీసీ కన్వెన్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి డేవిడ్‌రాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ దళితులకు అన్ని విధాలా ప్రాధాన్యమిచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీలకు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుత వైఎస్ జగన్ ప్రభుత్వం రూ 70 వేల కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో డైరెక్టుగా జమ చేసిందన్నారు. ఈ రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా విజయవాడ నడిబొడ్డున రూ.3 వేల కోట్లతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని నెలకొల్పారన్నారు. ప్రజాకాంక్ష మేరకు జిల్లాకు అంబేడ్కర్ పేరు పెట్టారన్నారు. రావులపాలెంలో కూడా అంబేడ్కర్ భారీ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని తలపెట్టామని, ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లగా రూ 3.50 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా, సాంకేతిక సమస్యలను అధిగమించేలా రూ 12.50 కోట్లు వ్యయం అంచనా వేశారని చెప్పారు. స్థలం నేషనల్ హైవేది కావడంతో కేంద్రం అనుమతుల కారణంగా ఆ ప్రాజెక్టు ఆగిందన్నారు. ఈ విగ్రహం కచ్చితంగా నెలకొల్పి తీరుతామన్నారు.

విజయం సాధిస్తాం

ప్రజాదరణతో నాలుగుసార్లు పోటీ చేసి, మూడు సార్లు గెలిచానని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పేర్కొన్నారు. జరగనున్న ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తానన్నారు. టీడీపీ నాయకులు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అవసరమైతే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అనంతరం జగ్గిరెడ్డిని డేవిడ్‌రాజు కుటుంబ సభ్యులు భారీ గజమాల, కిరీటం, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ముందుగా స్వరూప్‌రాజ్ ఆధ్వర్యంలో దళిత యువత పలివెల వంతెన నుంచి ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని భారీ మోటార్ ర్యాలీగా తీసుకువచ్చి, క్రేన్‌తో భారీ గజమాల, పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, మాజీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, వైస్ ఎంపీపీ దంగేటి వెంకటనాగమణి, సర్పంచ్‌లు రెడ్డి చంటి, సాగి బంగార్రాజు, వానపల్లి దేవస్థానం చైర్మన్ కమిశెట్టి అమ్మన్న, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ఆలమూరు: సంధిపూడిలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాపుల రామాలయం వద్ద మృతులు అడపా సత్యవతి (ఆశీర్వాదమ్మ), సలాది త్రిమూర్తులు కుటుంబాలను పరామర్శించి, సానుభూతి తెలిపారు.